ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# సంక్షిప్తి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పునరావాస సహాయ (ఆర్ అండ్ ఆర్) విధానం - జారీ చేయడమైనది.

---

**సాగునీరు, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం-ఎల్.ఎ.IV - ఆర్ అండ్ ఆర్) శాఖ**

జి.ఓ.ఎం.ఎస్.నెం.68 తేది.08-04-2005.

**ఉత్తరువు:**

మౌలిక సదుపాయాలప్రాజెక్టులు మరియు అబివృద్ధి కోసం తప్పనిసరిగా చేయు భూ సేకరణ, ప్రజలను తమ గృహాలు, భూములు మరియు జీవనోపాధినుండి నిర్వాసితులుగా చేస్తుంది. అట్టి నిర్వాసిత ప్రజలకు భూమి, జీవనోపాధి, వనరులను లేకుండ చేయడమేగాక ఇతర మానసిక, సాంఘిక, సాంస్కృతిక పరిణామాలు కల్పిస్తుంది. నిర్వాసన తప్పనిసరి అయిన చోట భారీగా జరుగకుండ వీలయినంతమేరకు తగ్గించాల్సిన అవసరాన్ని ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలపునరావాస, సహాయానికి సంబంధించిన విషయాలలో తగిన జాగ్రత్తతో, మానవతా దృష్టితో, ముందు చూపుతో వ్యవహరించాల్సిన అవసరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది. ఈ విధానం, ముఖ్యంగా గిరిజనులు, చిన్న, సన్నకారు రైతులవిషయంలో చాలా అవసరం.

2. నిర్వాసితులపునరావాస సహాయంకొరకు, ప్రాజెక్టు - ప్రాజెక్టుకు మధ్య మరియు జిల్లా జిల్లాకు మధ్య వ్యత్యాసంగలవివిధ విధానాలు కాలానుగుణంగా చేయబడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయోజనాలు ఒకే విధంగా ఉండేటట్లు, ప్రయేజనాలు కల్పించుటలో పారదర్శకతకోసం సమగ్ర పునరావాస సహాయ విధానాన్ని రూపొందించవలసిన అవసరాన్ని గుర్తించడమైనది.

3. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.70, తేది.15-07-2004, సాగునీరు, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం) శాఖవారి ఉత్తర్వు ద్వారా ముసాయిదా పునరావాస, సహాయ విధానాన్ని తయారు చేయుటకు, ఒక కమిటీని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కమిటీ చేసిన సిఫార్సులను ఇంధన శాఖ, పరిశ్రమలు, రోడ్లు-భవనాలు, పర్యావరణం-అటవీ-శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక, గిరిజన సంక్షేమం, న్యాయ మరియు రెవెన్యూ శాఖలు రాష్ట్రస్థాయి సమావేశంలో చర్చించి ఆమోదించడమయినది.

4. రాష్ట్రస్థాయి సమావేశం ఆమోదం తెలిపిన కమిటీ సిఫార్సులను ప్రభుత్వం, జాగ్రత్తగా పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖలు అన్నీ అమలు చేయడం కోసం ఈ ఉత్తరువుకు జతపరచిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పునరావాస, సహాయ విధానాన్ని ఆమోదించింది.

5. అంతేకాకుండా, ఈ విధానం క్రింద ప్రకటించిన ప్రాజెక్టులకు సంబంధించినంత వరకు ఈ విధానంలోని 8.5 విభాగం ననుసరించి, 15-04-1986 తేదీగలసాగునీరు, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టులవిభాగం) శాఖ ఎం.ఎస్.నెం.98, జి.ఓ., 18-04-1990 తేదీగలసాంఘిక సంక్షేమ (టి) శాఖ, ఎం.ఎస్.నెం.64 జి.ఓ.లోని నిబంధనలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించిన మరి ఏదేని ఇతర శాఖ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తరువు/మెమో/ఆదేశాలు రద్దు అవుతాయి.

**(ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారి పేరుపైన ఉత్తరువు జారీ చేయడమైనది)**

**మోహన్ కందా**
ప్రభుత్వ కార్యదర్శి.

సచివాలయ శాఖలన్నింటికి,

రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లందరికి,
సాగునీటి ప్రాజెక్టులకు చెందిన ప్రత్యేక కలెక్టర్లందరికి,
ఇంజనీర్-ఇన్-ఛీఫ్ (ఎడబ్ల్యు/సాగునీరు) - ఎర్రమంజిల్, హైదరాబాద్,
అన్ని ప్రాజెక్టులఛీఫ్ ఇంజనీర్లకు.